ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ

నెం.పి4/684(1)/2013 ఆర్.ఎం

రీజనల్ మేనేజరు కార్యాలయం
అనంతపురం తా: 21.10.13

# ఎస్.సి/ఎస్.టి పరిమిత ఉద్యోగ ప్రకటన

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి అనంతపురం రీజియన్ లో డ్రైవరు ఉద్యోగములకు కాంట్రాక్టు ప్రాతిపదికన నెలకు రు.7180/-లు కన్సాలిడేటెడ్ వేతనంతో నియామకమునకు ఎస్.సి, ఎస్.టి అభ్యర్థుల నుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఉద్యోగముల ఖాళీల సంఖ్య : ఎస్.సి - 68, ఎస్.టి - 42

2. **డ్రైవరు ఉద్యోగమునకు అర్హత ప్రమాణాలు:**

(ఎ దరఖాస్తు చేయు నాటికి హెచ్.పి.ఎం.వి మరియు హెచ్.జి.వి లేదా హెవి ట్రాన్సుపోర్టు వాహనమును నడపడానికి అర్హత లైసెన్సు సర్వీసు 18 నెలలకు తక్కువ కాకుండా ఉండాలి మరియు లైసెన్సు చెల్లుబాటులో ఉండాలి.

(బి) .ఎత్తు 160 సెంటిమీటర్ల కంటే తక్కువ ఉండరాదు.

(సి) ప్రాంతీయబాష తెలుగు లేదా ఉర్దు చదువుట వ్రాయుట వచ్చి ఉండాలి.

01.07.2013 నాటికి 22 సంవత్సరముల వయస్సు కన్న ఎక్కువ మరియు 45 సంవత్సరాల వయస్సు కన్న తక్కువ ఉండాలి.

(డి)స్థానిక అభ్యర్థులు ఇప్పటి వరకు గత 7 సం౹ కాలానికి తక్కువ కాకుండా తప్పని సరిగా స్థానిక ప్రాంతానికి చెందిన వారై ఉండాలి

(ఇ) రాష్ట్ర ఉత్తర్వు అనగా కంబైండు మెరిట్ పైన స్థానికేతరులకు మరియు స్థానికులకు 20 శాతము మరియు స్థానిక అభ్యర్థులకు 80 శాతం అమలు చేయబడును.

(ఎఫ్) డ్రైవరు ఉద్యోగములకు దరఖాస్తు చేసుకొనుటకు వికలాంగులు అర్హులు కారు.

3. **దరఖాస్తుల అమ్మకము:**

(ఎ) 01.11.13 నుండి 15.11.13 వరకు దరఖాస్తు ఫారములు అనంతపురం జిల్లాలోని అన్ని డిపోమేనేజరు కార్యాలయములలో అన్ని పనిదినములలో ఉదయం 10.30 నుండి సాయింత్రం 5.00 గంటల వరకు అమ్మబడును౹ రు౹100 చెల్లించి నిర్ణీతమైన దరఖాస్తు పొందవచ్చును.

(బి)ఎంప్లాయిమెంట్ ఎక్చేంజిల వద్ద తమ పేర్లను నమోదు చేసుకొని ఉండి సదరు ఎంప్లాయిమెంటు ఎక్చేంజ్ ల ద్వారా ఈ ఉద్యోగములకు స్పాన్సరు చేయబడిన వారు కూడా రు.100 చెల్లించి దరఖాస్తులను కొనుగోలు చేసి అవసరమైన అన్ని సర్టిఫికెట్ ప్రతులను జతపర్చి దరఖాస్తు చేయవలెను.

(సి) బయట ఏజెన్సీల నుండి కొనుగోలు చేసిన లేదా జిరాక్సు చేసిన దరఖాస్తులు అంగీకరించబడవు
(డి). ఒక అభ్యర్థి ఒక దరఖాస్తు కంటె ఎక్కువ దాఖలు చేయరాదు.

4. **దరఖాస్తు దాఖలు చేయుటకు చివరి తేది:** పూర్తి చేసిన దరఖాస్తులను 30.11.13 వ తేది సాయింత్రం 5 గంటల లోపు మాత్రమే దరఖాస్తు కొనుగోలు చేసిన డిపో మేనేజరు కార్యాలయం నందే దాఖలు చేయాలి.

5. **డ్రైవరు పోస్టునకు ఎంపిక విదానము**

దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థుల డ్రైవింగు లైసెన్సు, కమ్యునిటి , విద్యార్హతలు,ఎత్తు,వయస్సు దృవీకరణ , నివాస దృవీకరణ మొ।। లగు అంశములకు సంబందించిన వివరాలను ఇంటర్వ్యూ నందు కమిటీ పరిశీలిస్తుంది. తదుపరి అర్హత కలిగిన అభ్యర్థులకు డ్రైవింగు పరీక్ష నిర్వహించి అందులో పాసు మార్కుల ప్రాతిపదికన తుది ఎంపిక జరుగుతుంది.

6. **దరఖాస్తు తో పాటు జతచేయువలసిన సర్టిఫికేట్ల జిరాక్సు కాపీలు**

(ఎ) విద్యార్హతలు మరియు వయస్సు సర్టిఫికేట్ (ఉన్నయెడల)
(బి) కుల దృవీకరణ పత్రము పర్మినెంట్ సర్టిఫికేట్ లేదా అరునెలల లోపు సంబందిత రెవన్యూ అధికారి చే జారీ చేయబడినది.
(సి) ఇటీవల తీయించుకొన్న రెండు పాసుపోర్టు సైజు పోటోలు
(డి)20x10 సెం.మీ సైజు గల రెండు స్వంత చిరునామా కవర్లు .
(ఇ)డ్రైవింగు లైసెన్సు పూర్తి వివరములు తెలుపు పత్రము (అన్ని ఎండార్సు మెంట్లు మరియు అన్ని రెన్యూవల్స్ చూపేలా) ఆర్.టి.ఒ ఆఫీసు నుండి తీసుకొన్న పత్రము.
(ఎఫ్) 7 సంవత్సరములు స్థానికంగా ఉన్నట్లు రెవన్యూ అధికారి చే ఇవ్వబడిన స్థానిక నివాస దృవీకరణ పత్రం

**ఇతర వివరములు**

ఎ. ఎంపికైన అభ్యర్థులకు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి చే నిర్దేశించబడిన మెడికల్ ఫిట్‌నెస్ పరీక్ష చేయబడును. ఫిట్‌నెస్ ఉన్న అభ్యర్థులు సెక్యూరిటి డిపాజిట్ రు.1000 లు చెల్లించిన పిదప అభ్యర్థులు తమ స్వంత ఖర్చుపై శిక్షణకు హాజరవ్వాలి.
బి. ఎంపికైన అభ్యర్థుల సేవలు నియామక రీజియన్ లో ఉపయోగించబడును.అయితే అత్యవసర పరిస్థితులలో వారు ఇతర రీజియన్ లో కూడా పనిచేయుటకు సంసిద్దులై ఉండాలి.
సి. ఎంపికైన అభ్యర్థుల కు డిపోలు కేటాయించునప్పుడు సదరు డిపోలలో విధులకు హాజరగు ముందు రు.100/- నాన్ జ్యుడిషియల్ స్టాంపు పేపరు మీద అగ్రిమెంటు వ్రాసి సదరు డిపోమేనేజరు వారికి అందచేయువలసి ఉంటుంది. అగ్రిమెంటు లోని అన్ని నియమ నిబందనలు పాటించవలెను.
గమనిక:- ఎ.పి.ఎస్.ఆర్.టి.సి వారు ఎలాంటి కారణం చూపకనే ఈ నియామకములను ఏ సమయం లో నైనా వాయిదా వేయుటకు / రద్దు చేయుటకు అవసరమైన మేరకు తగు చర్య తీసుకొనుటకు హక్కు కలిగి ఉన్నారు.

రీజినల్ మేనేజరు
అనంతపురం రీజియన్